అవి ఎయిర్ ఫ్రేమ్, పవర్ ప్లాంట్ అండ్ సిస్టమ్స్, క్వాలిటీ కంట్రోల్ అండ్ మెట్రోలజీ (ఈ రెండూ ప్రొడక్షన్ స్ట్రీమ్‌లోనూ ఉంటాయి) ఎయిర్ వర్దినెస్ అండ్ కంట్రోల్ ఫర్ మెయింటెనెన్స్ కంపల్సరీ పేపర్లు. ఇండస్ట్రియల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇంజనీరింగ్ ఎకనమిక్స్, క్వాంటిటేటివ్ మెథడ్స్ (ఈ రెండూ ప్రొడక్షన్ స్ట్రీమ్‌లో కూడా ఉండాయి.) మెయింటెనెన్స్ ఆఫ్ ఎయిర్‌ఫ్రేమ్ అండ్ సిస్టమ్స్, మెయింటెనెన్స్ ఆఫ్ ఏవియానిక్స్, ఇన్‌స్ట్రుమెంట్స్ అండ్ సిస్టమ్స్.

ఆప్షనల్ పేపర్లుదత-స్ట్రీమ్ 7, నేవిగేషన్ అండ్ ఆపరేషన్ సిస్టమ్. ఎయిర్ వర్దినెస్ అండ్ ఎయిర్ రెగ్యులేషన్స్ (6వ స్ట్రీమ్‌లో కూడా ఉంటాయి) ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్,



ఏరోడ్రమ్స్ అండ్ ఎయిర్ రూట్స్ ఎయిర్ నేవిగేషన్, మీటియెరాలజీ, ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ (ఆపరేషన్స్), ఎయిర్ క్రాఫ్ట్ ఎవాల్యుయేషన్, ఏవియానిక్స్ 1 (4వ స్ట్రీమ్‌లో కూడా ఉంటుంది)

స్ట్రీమ్ 8 కమ్యూనికేషన్‌కు పరిమితమైంది. ఎయిర్‌వర్తినెస్ అండ్ ఎయిర్ రెగ్యులేషన్స్, మెయింటెనెన్స్ ఆఫ్ ఏవియానిక్స్, ఇన్‌స్ట్రుమెంట్ అండ్ సిస్టమ్స్ (6వ స్ట్రీమ్‌లో కూడా ఉంటుంది) ఎలక్ట్రానిక్స్, ఏవియానిక్స్ I ఏవియానిక్స్ II (4వ స్ట్రీమ్‌లో కూడా ఇవి ఉంటాయి.) మూడు పరీక్షలలోని అన్ని పేపర్లో 100 మార్కులు ఉండును. 50 మార్కులు పొందిన వారిని ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

పేరు నమోదు చేసుకోవడం ఎలా?

సంస్థ నిర్వహించే పరీక్షలు రాయాలనుకొనే అభ్యర్థులు ముందుగా పేరు నమోదు చేయించుకోవాలి. నిర్దేశించిన దరఖాస్తులను 100 రూ.ల దరఖాస్తు రుసుముతో సంస్థకు పంపితే సంస్థ పేరు నమోదు చేస్తుంది. సభ్యత్వం లభించిన అభ్యర్థులకు సంస్థ ఒక నంబరును కేటాయిస్తుంది. ఈ నంబరును పేర్కొంటూ మాత్రమే ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహించాలి. సంస్థ ఏటా రెండు సార్లు (జూన్/డిసెంబరు నెలల్లో) పరీక్షలు నిర్వహిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో ఈ పరీక్షలు జరుగుతాయి.

స్టూడెంట్‌షిప్ ఎగ్జామినేషన్‌లో ఉండే అయిదు పేపర్లు ఒకేసారి రాసే అవకాశం ఉంది. ఎ.బి. సెక్షన్ల పరీక్షలు ఒక పర్యాయానికి నాలుగు సబ్జెక్టులు మాత్రమే రాయాలి. నిర్దేశించిన సబ్జెక్టులకన్నా ఎక్కువ సబ్జెక్టులు రాయాలనుకొనే అభ్యర్థులు రెట్టింపు ఫీజు చెల్లించాలి. ఒకేసారి ఒకటి లేదా అంతకన్న ఎక్కువ పేపర్లు రాయవచ్చు. రాయదలుచుకొన్న పేపర్లతో సంబంధం లేకుండా అభ్యర్థి మొత్తం ఫీజు చెల్లించవలసి ఉండును. సెక్షన్-ఎ, సెక్షన్-బిలో ఒక స్ట్రీము ఉత్తీర్ణులైన తర్వాత మిగతా స్ట్రీములపై దృష్టి సారించవచ్చు. స్టూడెంట్‌షిప్ ఎగ్జామినేషన్‌లో ఉండే అయిదు పేపర్లు ఫీజు 80 రూ.లు సెక్షన్ ఎలోని నాలుగు పేపర్ల వరకూ 150 రూ.లు అంతకన్న ఎక్కువ పేపర్లుకు 300 రూ.లు చెల్లించాలి. సెక్షన్-బిలోని నాలుగు పేపర్లకు 175 రూ.లు, నాలుగుకన్నా ఎక్కువ పేపర్లకు 350 రూ.లు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంది.

**ప్రాక్టికల్ ట్రెయినింగ్ :** ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియాలో ప్రముఖమైన సంస్థలకు సభ్యత్వం ఉండడం వల్ల ప్రాక్టికల్ ట్రెయినింగ్ సరైన రీతిలో లభిస్తుంది. అభ్యర్థులు అసోసియేట్ మెంబర్ షిప్ పొందేముందు ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, పవన్ హాన్స్‌వంటి సంస్థలలో కొన్ని నెలలు శిక్షణ పొందవలసి ఉండును. ఈ శిక్షణ కోసం ఎలాంటి ఫీజూ చెల్లించనవసరం లేదు. అయితే శిక్షణ కాలంలో స్టయిఫెండు లభించదు.

**విస్తృత అవకాశాలు:** ఉద్యోగాల సంఖ్య పెరుగుతున్న రంగాలలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కూడా ఒకటి. వివిధ సంస్థలు ఏరోనాటికల్ ఇంజనీర్లకు మంచి అవకాశాలు కల్పిస్తున్నాయి. అవకాశాలు కల్పిస్తున్న సంస్థల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగాల సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (బెంగుళూరు), ఎయిర్‌లైన్స్ (షెడ్యూల్డ్ ఎయిర్ లైన్స్, ఎయిర్ టాక్సీ ఆపరేటర్స్), నేషనల్ ఏరోస్పేస్ లేబొరేటరి వంటి సంస్థలలో ఏరోనాటికల్ ఇంజనీర్లు అవకాశాలు పొందవచ్చు. ఇవే కాకుండా ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజన్సీ, మిస్సైల్ డెవలప్‌మెంట్ సివిల్, మిలటరీ ఎయిర్‌క్రాఫ్ట్ రంగాల్లోనూ అవకాశాలు ఎదురు చూస్తుంటాయి. ఆటోమొబైల్ పరిశ్రమకు కావలసిన ఎయిర్‌టర్బయిన్ ప్రొడక్షన్/డిజైన్, అభివృద్ధి కార్యకలాపాలలో సైతం ఏరోనాటికల్ ఇంజనీర్ల ప్రాముఖ్యం పెరుగుతోంది. ఈ కోర్సును బోధించే కళాశాలల సంఖ్య సీట్ల సంఖ్య డిమాండు కన్నా చాలా తక్కువగా ఉంది.

## బుక్ పబ్లిషింగ్

యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ బుక్ పబ్లిషింగ్‌లో రెండు కోర్సులను ఆఫర్ చేస్తోంది. ఎకనామిక్, హిస్టరీ కామర్స్, పొలిటికల్ సైన్స్‌లతో పాటు బుక్ పబ్లిషింగ్‌లో బి.ఎ. ఒకేషనల్ కోర్సును గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులైనవారికి రెండు సం॥ల డిప్లొమా ఇన్ బుక్ పబ్లిషింగ్‌ని అందిస్తోంది.

కేరళలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణులైన వారికి బుక్ పబ్లిషింగ్‌లో పి.జి.డిప్లొమాని అందిస్తోంది. The National Book Trust. A-5, Green Park, New Delhi- బుక్ పబ్లిషింగ్‌లో 13 వారాల కోర్సును అందిస్తోంది. The Institute of Publishing Sterling House, L-10, Green Park Extension, New Delhi-110 016) బుక్ పబ్లిషింగ్‌లో యువతను తీర్చిదిద్దేందుకు ఆర్ట్స్, బుక్ ఇలస్ట్రేషన్, గ్రాఫిక్స్‌లో 3 సం॥ల కోర్సును అందిస్తోంది. ఇంటర్మీడియట్ లేదా తత్సమానమైన పరీక్ష ఉతీర్ణులు అర్హులు. (మూడు నెలల పి.జి. డిప్లొమాను కూడా ఈ సంస్థ అందిస్తోంది.



బుక్ పబ్లిషింగ్ కోర్సు ప్రధానంగా పుస్తకాల ఆకృతులు, సంచికలు, పేపర్ బ్యాక్ ఎడిషన్స్ మొదలైనవాటి పై దృష్టి సారిస్తుంది. ప్రచురణకి ముందు, ప్రచురణ సమయంలోను, ప్రచురణ తరువాత జరిగే ప్రక్రియలు కాపీరైట్ యాక్ట్, అంతర్జాతీయ కాపీరైట్ నియమాలు, ఆర్థిక అంశాలపై కూడా ఆ కోర్సు దృష్టి సారిస్తుంది.



# కెరీర్ సైకాలజీ

## గైడెన్స్ కౌన్సెలింగ్



హిప్నో కమలాకర్
కౌన్సెలింగ్ సైకాలజిస్ట్

# అనుకున్నది సాధించాలంటే...!

ప్రశ్న: నేను ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాను. మంచి మార్కులు తెచ్చుకోవాలనుకుంటాను. కాని తెచ్చుకోలేక పోతున్నాను. ఏంచేయాలో త్వరగా సలహా ఇవ్వండి.

■ **గోపాల్,** భూపాల్‌పట్నం

జీవితంలో ఒక లక్ష్యం ఏర్పరచుకోండి. దానిపట్ల బలంగా ప్రేరేపితంకండి. క్షణక్షణం ఆ లక్ష్యసాధనే ఊపిరిగా తీసుకోండి. అంతర్గీనంగా ఉన్న అద్భుతశక్తిని తట్టి లేపడం జీవితంలో మీరు కోరుకున్నదేదైనా అక్షరసత్యంగా యథాతథంగా నిజం చేసుకునేందుకు కావాల్సిన మార్పు రావాలంటే మీ శక్తిని విదిలించి లేపండి. మీలో ఉండే శక్తిని లేపగల్గితే మంచి మార్కులు సాధించడం తేలికైన పని. అందుకు మీరు అన్ని విధాల సహకరించే ఎన్.ఎల్. పి...న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామింగ్, సెల్ఫ్ హిప్నాసిస్, యోగా, రిలాక్సేషన్ టెక్నిక్స్‌ను ప్రాక్టిస్ చేయడం ద్వారా విద్యార్థి దశలోనే మంచి మార్కులు సాధించగల్గుతారు. ఆల్ ద బెస్ట్

ప్రశ్న:నేను డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాను. స్నేహితుల నెగిటివ్ వైఖరి ప్రభావం నామీద పడి చాలా కృంగిపోతున్నాను. నేను మారాలనుకుంటున్నాను.అందుకు నేనేమీ చేయాలో చెప్పండి.



■ **రాకేష్,** హైదరాబాద్

మీలో మార్పురావాలనే ఆలోచనే మిమ్మల్ని విజేతగా చేస్తుంది. మీ మనోవైఖరి పట్ల అప్రమత్తంగా ఉండండి. దాన్ని మార్చుకునే ప్రయత్నం చేయండి. ప్రతిదానికి బాధపడిపోవటం మిమ్మల్ని జబ్బు మనిషిలా చేస్తుంది. అందుకు విరుద్ధంగా ప్రతిదానిలోనూ ఉత్సాహంగా ఉండండి. మీ మనోవైఖరి, శారీరక స్థితిని అదుపు చేస్తుంది. మీ మనోవైఖరిలో లోపాలను గుర్తించి వాటిని అభివృద్ధి దిశగా మలచుకుంటూ అదే సమయంలో మైండ్ పవర్‌ను మేల్కొలిపే కార్యక్రమం చేపట్టి ఒక చక్కని ప్రయాణం కొనసాగించండి. ఓర్పును కలిగి ఉండండి, ఉత్సాహంతో నిద్రలేవండి, సభ్యతను కలిగి ఉండండి, విలువైన అభిప్రాయాలను ఏర్పరచుకొండి, ఇంట్లో బాధ్యతగా ఉండడి,విలువైన అభిప్రాయాలను ఏర్పరచుకొండి వీటిని అలవర్చుకొని చక్కని మనోవైఖరిని మెయింటెన్ చేయండి.

ప్రశ్న: నేను ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాను. నా సమస్య టైమ్ మేనేజ్‌మెంట్ చేసుకోలేకపోతున్నాను. దానికి ఏం చేయాలో సలహా ఇవ్వగలరు.

■ **రమణి,** కారంచేడు

విద్యార్థులకు టైం మేనేజ్‌మెంట్ ఒక ప్రధాన సమస్య. చదువుకునే విద్యార్థులకు ఎక్కువగా ఉండే కోర్సును అధ్యయనం చేయడానికి ఇది చాలా అవసరమైన అంశం. అయినప్పటికీ ఎక్కువగా అలక్ష్యానికి గురవుతున్న అంశం కూడా ఇదే. మీలో లక్ష్యంపట్ల ఆసక్తి లేకపోవడం, వీటిని చేధించగల్గితే, టైం కంట్రోల్ సులువవుతుంది. దీన్ని సాధించడం అసాధ్యమని భావించకండి. మీ పనుల్లో మీకు బాగా ముఖ్యమైనవి ఏమిటో తెలుసుకోండి. చదువుకు సంబంధించిన పనుల కోసమే మీ కాలాన్ని పూర్తిగా కేటాయించండి. అధ్యయన లక్ష్యాలను నిర్మించుకోండి. స్టడీ యాక్టివిటిస్ కాని అంశాలకు టైం వేస్ట్ చేయకండి. చేద్దాం అనుకుని నిర్ణయించిన పనిని వేంటనే మొదలు పెట్టండి. సక్రమమైన టైంమేనేజ్‌మెంట్ అంటే దైనందిన సమయాన్ని మరింత క్లిష్టంగాను, టైట్‌గాను ఉంచేది కాదన్న సంగతి గుర్తుంచుకోండి.

ప్రశ్న: నేను ఉద్యోగం చేస్తున్నాను. నాకు మానసికంగా ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఈ ఒత్తిడిని తగ్గించుకునే మార్గం చెప్పగలరు.

■ **గణేష్,** చిత్తూరు

ఒత్తిడి ఏర్పడినప్పుడు ఇలా చేయండి. 1) రెండు విషయాన్ని రాయండి. ఎ) ఒత్తిడి నన్ను ఎందుకు బాధిస్తోంది. బి) ఇప్పుడు నేనేం చేయాలి? 2) ఫోన్ చేయండి.మీరు ఆనందంగా గడిపేందుకు సహకరించే వ్యక్తులను పిలవండి. 3) సైకాలజిస్టుని కలవండి. రిలాక్సేషన్ మెళకువలు నేర్చుకోండి. 4) మీ సమస్య పరిష్కారానికి సంబంధించిన విషయాలను సేకరించండి. 5) రికవరీ ఫైల్ ఒకటి పెట్టండి. దానిలో హెల్త్ నోట్స్, సెల్ఫ్ డెవలప్‌మెంట్ లక్ష్యాలు సాధించిన ప్రగతి, కొటేషన్లు, వృత్తిపరమైన అభివృద్ధి పథకాలు వంటి సెక్షన్స్‌ని రాయండి. 6) ప్రతి విషయాన్ని తేలికగా సరదాగా తీసుకోవడం మిమ్మల్ని మీరే చమత్కారంగా తీసుకోవడం, మీ పరిస్థితులను కామెడీగా భావించడం అలవర్చుకోండి. 7) క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. 8) ప్రతిరోజూ విభిన్నమైన పనులు చేపట్టండి. 9) శని, ఆదివారాలు పిక్‌నిక్ ప్లాన్ చేయండి. 10) ఓర్పు వహించండి. మీ స్వీయ ఆలోచనలకు ఎక్కువ సమయం కేటాయించండి. 12) మీ ప్రస్తుత పరిస్థితికి అనువైన మనస్తత్వాన్ని

మీకు ఎదురయ్యే మానసిక, ఇతర సమస్యలకు సంబంధించిన ప్రశ్నలను కెరీర్ సైకాలజీ శీర్షికకు పంపండి. ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ హిప్నోకమలాకర్‌గారు మీ సమస్యలకు పరిష్కారం తెలుపుతారు.మీరు పంపాల్సిన
చిరునామా:
కెరీర్ సైకాలజీ, కెరీర్ డెస్క్,
వార్త తెలుగు జాతీయ దినపత్రిక, డోర్‌నెం.**396,**
లోయర్ ట్యాక్ బండ్, హైదరాబాద్-**500080**